# ఆడియన్స్ పేజి

## ఆల్ కరెక్టుకు బహుమతి – గిఫ్ట్ చెక్

### బిట్లు-డెబిట్లు-7


| నవల ఆధారంగా వచ్చిన చిత్రాలు | | రాసినవారు | |
|---|---|---|---|
| 1. ఈతరం మనిషి | — | యద్దనపూడి సులోచనారాణి | ( ) |
| 2. సూర్యచంద్ర | — | డా॥ సి. ఆనందరామం | ( ) |
| 3. ఛాలెంజ్ | — | పోల్కంపల్లి శాంతాదేవి | ( ) |
| 4. ఆనంద భైరవి | — | చిట్టారెడ్డి సూర్యకుమారి | ( ) |
| 5. కాంచనగంగ | — | డి. కామేశ్వరి | ( ) |
| 6. గోరింటాకు | — | మాదిరెడ్డి సులోచన | ( ) |
| 7. త్రిశూలం | — | కె. రామలక్ష్మి | ( ) |
| 8. చండీప్రియ | — | యండమూరి వీరేంద్రనాథ్ | ( ) |
| 9. న్యాయంకావాలి | — | కొండముదిశ్రీరామచంద్రమూర్తి | ( ) |
| 10. అరుణకిరణం | — | మైనంపాటి భాస్కర్ | ( ) |

పంపినవారు : గుత్తి రమేష్‌బాబు (గుంతకల్)

**బిట్లు-డెబిట్లు- 4 సొల్యూషన్స్**

చదరంగం(6). మహాబలుడు(8). ఋష్యశృంగ(1). సుగుణసుందరికథ(9). విష్ణుమాయ(4). ప్రచండభైరవి(7). నిర్దోషి(2). తోబుట్టువులు(5). ప్రేమలో ప్రమాదం(10). ఖైదీకన్నయ్య(3).

ఆల్ కరెక్ట్‌గా పంపినవారికి బహుమతి పంచబడుతుంది.




ఈవారం ఈ శీర్షికలో కథల ఎన్నికలు

గెస్ట్ ఎడిటర్ : శ్రీ చలసాని ప్రసాదరావు



వృత్తిరీత్యా ఎడిటర్ కానివారు 'గెస్ట్ ఎడిటర్'గా వున్నారు. కానీ దానికి విభిన్నంగా విపుల, చతుర, ఈనాడు ఆదివారం అనుబంధం లని ఎడిట్ చేస్తున్న చలసాని ప్రసాదరావుగారు కథలని ఎడిట్ చేయడానికి అంగీకరించారు.

పదకొండు పుస్తకాల్ని రచించి, మరెన్నో 'కళ' సంపుటాల్ని వెలయించి సాహితీజగత్తులో తనకో విశిష్ట స్థానాన్ని కల్పించుకొన్న శ్రీ చలసాని–ఎంతమందికో ఆప్తుడు, శ్రేయోభిలాషి, మంచిమిత్రుడు, అన్నిటికీమించి సహృదయుడు.

ఈకథల్ని గురించి ఆయన మాటల్లోనే చదవండి.

"పాఠకులలో రచనోత్సాహాన్ని రేకెత్తించే ఇలాంటి అవకాశాలు వారిని పరోక్షంగా రచయితలుగా తీర్చిదిద్దేందుకు తోడ్పడుతాయి. నేటి పాఠకులే రేపటి రచయితలు! ఈవారం వచ్చిన కథల్లో, సహేతుకంగా ఉండేలా కథను ఆలోచించి, అందులో సందర్భానుసారంగా, ఇచ్చిన వాక్యాన్ని ఇముడ్చాలని చూపినవారు చాలా కొద్ది మందే అయినా, వీరెవరూ రచయితలు కాదనే దృష్టితో చూసినపుడు ఇది గొప్పసంగతే!

స్రవంతికి నా అభినందనలు.

## కురవని మబ్బులు

**భా**స్కర్‌కి, ఆ రోజే 'లాటరీ'లో వందరూపాయలు బహుమతిగా రావడం గొప్ప సంతోషాన్నిచ్చింది.

జీతాల రోజున వేసుకునే ఆఫీస్ లాటరీలో బలవంతంగా రూపాయిపెట్టి టికెట్ కొనిపించేడు సూపరింటెండెంటు మరో గంటలోనే 'డ్రా' అంటూ. తమాషాగా తనుకొన్న టికెట్ కే బహుమతిరావడం, వెంటనే తనకి సరికొత్త వందరూపాయల నోటు-రెపరెపలాడుతున్నది-ఇచ్చేయడం జరిగిపోయింది. కొద్దిమొత్తమే కావచ్చు. కానీ, అంతమందిలోనూ తనకి 'బహుమతి' రావడం చాల గర్వంగా,సంతోషంగా అన్పించింది. ఆ నోటుని పదిసార్లు చూసుకుని మురిసిపోయేడు.

దానినెప్పుడూ ఖర్చు చేయకూడదని నిర్ణయించుకున్నాడు.

ఇంటి కొచ్చేప్పటికి పెద్దకొడుకు 'రాజు'కి జ్వరం. రాత్రంతా తను, సుజాత కొడుకుకి చెరో వేపునా కూర్చుండి పోయేరు-అవసరం లేకున్నా ఆదుర్దాకొద్దీ. మధ్యలో ఓ సారి మందులకోసం

బయటకి వొచ్చేడు.

ఈ ఉదయం-ఆఫీస్‌లో పర్స్ చూసుకుంటే సరిగ్గా ఆ లాటరీలో వొచ్చిన నోటే కన్పించలేదు. ఏమైనట్లు? తను దేనికీ ఖర్చు చెయ్యలేదు? మందుల దుకాణంలో చిల్లరే ఇచ్చాడు. ఆఫీస్‌లో అన్యమనస్కంగా గడిపి త్వరగా వొచ్చేసేడు ఇంటికి. ఆఫీసునుండి వొచ్చాక, షర్ట్‌విప్పి 'హేంగర్'కి తగిలిస్తోంటే కన్పించింది-ప్రక్కనే తగిలించి వున్న షర్ట్‌జేబులోంచి అస్పష్టంగా-తీసిచూసేడు-సరిగ్గా అదేనోటు-నంబరు బాగా గుర్తుంది తనకి. ఆ షర్ట్ చిన్నకొడుకు రవిది-

అంతే! నెత్తిమీద పిడుగు పడినట్లు క్రుంగిపోయేడు.

భాస్కర్ మనసు గతంలోకి తొంగి చూసింది. పదిహేనేళ్ళ వయసులో ఒకే ఒక్కసారి తండ్రి జేబునుండి పదిరూపాయలు తీసేడు. అది తన పనేనని తండ్రి ఎలా గ్రహించిందీ తెలియదు కాని, రెండు రోజుల తర్వాత తనని పిల్చి 'బాబూ నీ ఖర్చుకి ప్రతినెలా ఎంత కావాలి?' అని సౌమ్యంగా అడిగేరు-అంటే 'పాకెట్‌మనీ' అన్నమాట తను 'ఇరవై'అని చెప్పేడు ఏమీ ఆలోచించకుండా.

'ఫస్ట్'రాగానే తండ్రిపిలిచి ఇరవైరూపాయలిచ్చేరు. ఆ తర్వాత నెలంతా రోజూ రాత్రిపూట పుత్తడిచారు అన్నమే-'ఇదేమిటమ్మా?'అని తల్లిని అడిగేడు ఆ నీళ్ళచారుతో అన్నంతినలేక.

"నాన్నగారు నీ ఖర్చు కిస్తున్నారట కదా నాయనా? అంచేత కూరఖర్చు తగ్గించుకోవలసి వచ్చిందిరా" అంది తల్లి-ఒక్కసారిగా కనువిప్పు కలిగింది-నాన్నకొచ్చే కొద్దిజీతంతో తనకి సినిమాలకి, షికార్లకి, 'పాకెట్‌మనీ' లభించదు.తమ్ముడు చెల్లెలుకూడ తనలానే అర్ధాకలితో లేస్తున్నారు. తనకి చాల బాధ, పశ్చాత్తాపమూ కలిగాయి-మరెన్నడూ అలాంటి వాటి జోలికి పోలేదు తను-

మరిప్పుడు తన కొడుకు? వాడిని తను సున్నితంగా, సక్రమమైన దారిలోకి మళ్ళించగలడా? పిల్లలగురించి తనెన్ని కలలు కన్నాడు?

ఆలోచనల్తో తెల్లవారుఝాముకి కాని నిద్ర పట్టలేదు భాస్కర్‌కి. కళ్ళు తెరిచేప్పటికి సుజాత గదిలోంచి బట్టలు తీసికెళ్తోంది ఉతకడానికి క్యారీబాగు-అందులో రవి షర్టుకూడ వుంది.

భాస్కర్ చటుక్కున లేచి కూచున్నాడు.

బాత్‌రూంలోంచి వొచ్చిన సుజాత ఆశ్చర్యంగా అడుగుతోంది. "నీ షర్ట్ జేబులో వందరూపాయిలనోటు ఎక్కడిదిరా రవీ?"అని.

"అమ్మా! మర్చిపోయానే-మొన్న రాత్రి ట్యూషన్‌నుండి వొస్తోంటే మన ఇంటిప్రక్క లైటుస్తంభం లేదూ? అక్కడ దొరికిందే. చుట్టుప్రక్కల ఎవరూ లేరు అడిగి ఇచ్చేద్దామన్నా. నీకిచ్చేద్దామని తెచ్చా. కాని అన్నయ్యకి జ్వరం గదా! ఆ ఖంగారులో దాని సంగతే మర్చిపోయాను"

అప్పుడు గుర్తొచ్చింది. నిన్నరాత్రి తను లాటరీ' మూలంగా ఆలస్యమైందని ఆటోలో వొచ్చేడు. ఆ లైటు వద్దనే దిగి చీకటులో పర్సులోంచి డబ్బులు తీసి ఆటోవాడికిచ్చేడు. బహుశ అప్పుడు ఆ నోటు జారిపడి వుంటుంది. తను గమనించలేదు-అవును, అంతే జరిగి వుండాలి!

భాస్కర్‌కి ఒక్కసారిగా 'రిలీఫ్'గా అన్పించింది. మనసులో హాయిగా నవ్వుకున్నాడు.

"అమ్మా! దొరికినడబ్బులు మనం వాడుకోకూడదని చెప్పావుగా ఓ సారి. మా స్కూల్లో వరద బాధితులకోసమని చందాలు వసూలు చేస్తున్నారమ్మా మా టీచర్స్. ఆ వంద రూపాయలూ వాళ్ళకి ఇచ్చేస్తానమ్మా" గారాబంగా అడుగుతున్నాడు రవి.

"అవును బాబూ, అయాచితంగా వొచ్చిన డబ్బు మనకి వద్దు-అలాగే స్కూల్లో ఇచ్చెయ్యి" మనస్ఫూర్తిగా చెప్పేడు భాస్కర్.

—రమాదేవి జాస్తి

# మైకం

భాస్కర్‌కు చాలా ఆనందంగా ఉంది. చాలాకాలం నుండి పెండింగ్‌లో ఉన్న "ఎరియర్స్" ఈరోజు వచ్చాయి. అలాంటి సందర్భాల్లో అందరూ కలసి బార్‌కు వెళ్ళటం అలవాటు. ఈ విషయం అతని భార్యకు తెలియదు. చిరుద్యోగి భాస్కర్‌కు బార్‌కు వెళ్ళటం అంటే పండగే. ప్రతినెల జీతాన్ని పొదుపుగా, లెక్క ప్రకారం వాడుకుంటాడు. అందులో బార్‌కు స్పెషల్ కేటాయింపు ఉండదు. ఇదివరలో ఇంక్రిమెంట్ వచ్చినప్పుడు సహోద్యోగి రామకృష్ణ వద్ద అప్పుతీసుకొని పార్టీ ఇచ్చాడు. ఆ బాకీనే ఇంతవరకు తీర్చలేకపోయాడు. ఇప్పుడు వచ్చిన "ఎరియర్స్" డబ్బులో ఆ బాకీని తీర్చగా కొంత మిగిలింది.

హుషారుగా బార్‌లోకెళ్ళ మందుకొట్టి బైటపడ్డాడు. కళ్ళు వేసుకొని ఆలోచించటం మొదలుపెట్టాడు. ఇప్పుడుఅన్నిపోను ఎరియర్స్ డబ్బులో ఒక వంద రూపాయలు మిగిలింది. దానిని పదే. పదే చూసుకొన్నాడు. రేపు దీనిని కిరాణాషాపులో ఇచ్చివేయాలి, 'చాలా బాధగా అనిపించింది. అదికూడా మిగలదనుకుంటే! ఇప్పటికే ఆ షాపువాడి ముందు తలెత్తుకోలేక పోతున్నాను. ఎంత బాధపడినా ఇవ్వక తప్పదులే, అని మడిచి జేబులో పెట్టుకొని ఇంవైపు నడిచాడు.

ఈ డబ్బు విషయం భార్యకు తెలియకూడదు. తెలిస్తే తనకొచ్చిన ఎరియర్స్‌విషయం, అలవాటయిన తన మందు విషయం కూడా బయటపడుతుంది. అందుకని ఇంట్లోకి వెళ్ళగానే తను ఈ వందరూపాయలనోటును తీసి రేపు ఆఫీసుకు వేసుకొని వెళ్ళే షర్ట్‌జేబులో ఉంచాలి. ఈ విషయం ఎవ్వరికి తెలియనీగూడదు. అలా అనుకోగానే చాలా ఆనందంగా ఇంట్లోకి నడిచాడు. ఇప్పుడిప్పుడే కొద్దిగా మైకం కమ్ముతోంది. భార్య వంటింట్లో పనిమీద ఉంది. ఇదే సమయం అని ఆ వందరూపాయల నోట్ బీరువాలో హాంగర్‌కు ఉన్న షర్టులో వేసేశాడు. ఇంతలో పద్మ వచ్చింది. భాస్కర్ "ఈరోజు భోంచేయను, బయట ఫ్రెండ్‌తో టిఫిన్ చేయాల్సి వచ్చింది" అంటూ మంచం మీద వాలిపోయాడు. పద్మ మామూలుగానే తన పనిలోకి వెళ్ళిపోయింది.

తెల్లవారింది. భాస్కర్ హడావుడిగా కాలకృత్యాలు పూర్తిచేసుకొని స్నానం చేశాడు. భోజనంచేసి పాంట్ షర్ట్ వేసుకొన్నాడు. ఈ రోజు ఆనందమయినరోజు. ఎంతో కాలంగా వెనుకపడిన బాకిని తీర్చబోతున్నాడు.

ఈల వేసుకొంటూ ఆఫీసువైపు నడిచాడు. నేరుగా కిరాణాషాపుకు వెళ్ళి జేబులో చేయిపెట్టి హతాశుడయ్యాడు. ఆశ్చర్యం! వందరూపాయల నోటులేదు. నీరసంగా తన సీటువద్దకు నడిచాడు. సాయంత్రం వరకు చికాకుగానే గడిపాడు. ఐదు అవటంతోనే తొందరగా ఇంటికి నడిచాడు. భార్యను పిలవబోయి ఆగాడు! భార్యను అడిగితే ఆ డబ్బెక్కడిదని ప్రశ్నిస్తుంది! ఏం చేయాలో తోచక వసారాలో పచార్లు చేస్తున్నాడు. ఇంతలో అతని చిన్నకొడుకు వచ్చాడు. "ఏరా బుజ్జీ నువ్వుకాని వందరూపాయలనోటు చూసావా" అని అడిగాడు. వాడు భయంతో అక్కడ్నించి పారిపోబోతుండగా, పట్టుకొని వాడి జేబు వెతికాడు. వాడిజేబులో వందరూపాయలనోటు దొరికింది. అదే నంబరు, కోపాన్ని ఆపుకోలేక వాడికి నాలుగు తగిలించాడు.

వాడు నేను తీయలేదు మొర్రో అంటూ పెద్దగా ఏడవటం ప్రారంభించాడు. లోపల పని చేసుకుంటున్న పద్మ ఈ గొడవకు బయటకు వచ్చి భర్తకు అడ్డుపడింది. బుజ్జిని ప్రక్కకు లాగింది. ఆ కోపంలో, భాస్కర్ వందరూపాయలనోటుతోపాటు అన్ని విషయాలు బయట పెట్టాడు. మరలవాణ్ని కొట్టబోయాడు. పద్మకు సంగతి అర్థం అయింది.

"మీరు క్రితంరాత్రి మందుకొట్టిన మైకంలో నేను వస్తానేమోనన్న హడావుడిలో మీ షర్టే అనుకొని వాడి షర్ట్‌జేబులో పడవేసి ఉంటారు. వాడి షర్టు చూడండి, ఆ షర్టూ, మీకు వేసుకున్న షర్టూ, నేను సూపర్‌బజార్‌లో కొన్న ఒకే తానులోనివి. అర్థం అయిందా అంది.

తెల్ల మొహం వేశాడు భాస్కర్.

-బి. కె. అండ్ ఆర్. కె.

ప్రమతి నెం. 1 లో ఇచ్చిన వాక్యం

ఆరోజు సాయంత్రం భాస్కర్ తనపర్సులో [illegible] వందరూపాయల నోటుని [illegible] [illegible] జేబులో ఉండటం గుర్తించాడు

ఆధారంగా రాసిన కథలు

[illegible]